Machilipatnam
vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా... దీపావళి... సంక్రాంతి...
క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును
బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 260

పేజీలు : 6 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 24 ఫిబ్రవరి 2024


## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



ఆధ్యాత్మిక, సామాజిక సేవకులు...
దాన శీలి... మహోన్నత వ్యక్తిత్వం
కలిగిని నిరాడంబరులు...
నిష్కల్మష హృదయుడు...
వెల్త్ కేర్ అడ్వైజరీ అధినేత..
ధర్మో రక్షతి రక్షిత: ట్రస్టు ధర్మకర్త...
స్వయం కృషితో అంచెలంచెలుగా
ఎదిగిన... మా మిత్రులు...
శ్రీ కే. హరివెంకట సతీష్ -
శ్రీమతి లీలా వెంకట ఉమా రాణి

శ్రీ కే. హరివెంకట సతీష్
శ్రీమతి లీలా వెంకట ఉమా రాణి
దంపతులు

దంపతులకు వివాహ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

**మిత్ర బృందం**
**గుంటూరు**

# అమ్మవారిని దర్శించుకున్న జస్టిస్ నాగార్జున రెడ్డి బృందం



**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంకు రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ చైర్మన్ జస్టిస్ సి.వి నాగార్జున రెడ్డి బృందం విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం,చిత్రపటం అందజేసారు.

# గృహ ప్రవేశం కార్యక్రమం లో మేయర్



**గుంటూరు,కలంకౌంటర్ :** నగరంలోని గోరంట్ల శివ గ్రీన్ వ్యాలీ అపార్ట్మెంట్ లో వై.యస్.అర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కన్నా హనుమంతరావు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన లి నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడులి.ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాముతో - కర్ణ భక్తుల సంక్షేమ సంఘియుల ఆత్మీయ సమావేశం

- పాల్గొన్న టీడీపీ జనసేన పార్టీల ముఖ్య నేతలు
- కర్ణ భక్తుల సంక్షేమ పెద్దలు.



**గుడివాడ,కలంకౌంటర్ :** పుల్లల పాడు వంతెన వద్ద టపాసులు కాలుస్తూ, రాముకు ఘన స్వాగతం పలికిన సంఘియుల. శ్రీ బాలగణపతి స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సమావేశంలో పాల్గొన్న రాము. శాలువాలు, పూలమాలలతో రాము, టీడీపీ నేతలకు ఆత్మీయ సత్కారం చేసిన సంఘ పెద్దలు.

# ప్రత్యేక పూజా కార్యక్రమం లో పేర్ని ఫ్యామిలీ





**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్న ఎం ఎల్ ఏ పేర్ని నాని, సతీమణి జయసుధ, తనయుడు పేర్ని కిట్టు.

# జన్మ భూమి పై మమకారం... రుణం తీర్చుకోవాలన్న ఆకాంక్ష

- సంక్షేమం... అభివృద్ధి లక్ష్యం
- పారిశ్రామిక వేత్తగా ఎందరికో జీవనోపాధి కల్పించి...
- సేవే లక్ష్యం గా ముందుకు సాగుతున్న దగ్గుమల్ల



**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** జన్మ భూమి పై మమకారం... రుణం తీర్చుకోవాలన్న ఆకాంక్ష... ఈ ప్రాంతానికి సాధ్యమైనంత మేలు చేయాలన్న తలంపు... పార్టీ క్యాడర్ తో పాటు ప్రజల గుండెల్లో అభిమానం సంపాదించుకోవాలన్న సంకల్పం... నిజాయితీ.. నిబద్ధత తో ప్రజలకు సేవ చేయాలని ఆశ...ఆయనే దగ్గుమల్ల. ఈయన పేరు గతంలో ఒక పారిశ్రామిక వేత్తగా నో లేక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలిపించి న వ్యక్తి గానో లేక ఐ ఆర్ ఎస్ అధికారి గానోమనం చూసి ఉంటాం. ఇదంతా ఎవ్వరికీ తెలియకుండా, ప్రచారం లోకి రాకుండా దగ్గుమల్ల కార్యక్రమాలు. కానీ తన అబివృద్ధి కొందరికే ఉపయోగపడటం అనే అంశం ఆయన పేదలకు ఎంత చేసినా కొంత లోటును మిగిల్చింది. ఈ లోటు భర్తీ కి సుదీర్ఘం గా ఆలోచన చేశారు ఆయన. ఈ ఆలోచనలో నుండి పుట్టినదే జన్మ భూమి రుణం తీర్చుకోవడం. అసలు ఈ ప్రక్రియకు ఎలా ప్రజల్లోకి వెళ్ళాలి అనేది ఆలోచిస్తే కేవలం రాజకీయం అనే అంశం ఆయనకు ఆలోచన వొచ్చింది. అయి-ంతే ఆయన ఇప్పుడున్న స్థాయి లో రాజకీయం చేయటం, అందులోని ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎలా?అనే సందేహాలు ఆయనలో మెదిలాయి.మంచి పని చేయటానికి ఆలోచన ఏంటి?మంచి లక్ష్యం తో ముందుకు సాగటమే..ఆ పై ప్రజలు,భగవంతుని నిర్ణయం అని ఒకే సారి ముందు చూపున్న నాయకుడు టీడీపీ అధినేత చంద్రబాబు ను కలిశారు. ఆయన ప్రజలకు ఏమి చేయాలి అనుకుంటున్నారు ,ఎలా చేస్తారు అనే ఆలోచనలు బాబు తో పంచుకున్నారు. వెంటనే బాబు ఆజ్ఞ తో పరిచయ వేదిక తో ప్రజల ముందుకు వచ్చారు దగ్గుమల్ల. నాటి నుండి జిల్లా లో పార్లమెంట్ స్థాయిలో సునామీ లాగా రాజకీయం గా ఎందరికో ఆయన ఆలోచనలు పంచుకొని అందరికి దగ్గరయ్యే ప్రయత్నం సాగుతోంది. . అంతే కాకుండా ఆయన స్థానికుడు కావటం జన్మ భూమి రుణం తీర్చుకోవాలనుకోవటం ఈ అంశాలు తన సామాజిక వర్గం పై తీవ్ర ప్రభావం చూపాయి. బాపట్ల పార్లమెంట్ స్థాయి లో ప్రతి అసంబ్లీ సెగ్మెంట్ లో ఆయన బంధుత్వం ఎంతో అధికంగా ఉంది. ఈ బంధుత్వం తో ప్రతి ఒక్కరూ ఆయనను దగ్గర చేసుకున్నారు. అంటే ఇప్పటి వరకు బాపట్ల పార్లమెంట్ అభ్యర్థులు గా దిగుమతి నాయకులను తప్ప స్థానికులను చూడని ప్రజలకు దగ్గుమల్ల రూపం లో ఒక ఆదర్శ నాయకుడు దొరికాడని ఆనందంలో ఉన్నారు. ఇప్పటికి టీడీపీ, వైసీపీ పార్టీ లు బాపట్ల లో అభ్యర్థుల ప్రకటన చేయటానికి సాహసం చూపలేదు. కానీ దగ్గుమల్ల ఉంటే టీడీపీ గెలుపు ఖాయం అంటూ ప్రజల్లో తీవ్ర చర్చ సాగటం టీడీపీ కి ఒక ఊతం గా ఉంది. అంటే ప్రజల్లో ప్రసాదరావు ఎంత గా దగ్గరయ్యారు అనేది ఇట్టే ఈపరిణామాలు ని బట్టి తెలుస్తుంది. ఈ క్రమంలో ఎవరైనా దిగుమతి నాయకులకు టికెట్ కేటాయిస్తే ఓటమి చవి చూడక తప్పని పరిస్థితి నెలకొంది. ప్రతి ఒక్కరిలో స్థానికతే ప్రధాన అంశంగా మారింది. ప్రసాదరావు చదువుకున్న వ్యక్తి, ఉద్యోగంలో నిబద్ధత తో చేసిన వ్యక్తి అంతే కాకుండా బాపట్ల పై అవగాహన ఆయనకు కలిసి వొచ్చే అంశాలు. ప్రతి నియోజకవర్గంలో ప్రజల కష్టాలు, సుఖాలు తెలుసుకున్న వ్యక్తి గా దగ్గుమల్ల ఉన్నారు. టీడీపీ అధినేత పార్లమెంట్ అభ్యర్థి గా ప్రకటించటమే తరువాయి ఆ తరువాత ప్రజలే ఆయనకు అండగా ఉంటారు అనే విధంగా ప్రసాదరావు పరిస్థితి ఉంది అంటే రాజకీయంగా ప్రజల్లో ఆయన ఏ స్థాయి లో ముద్ర పడినదో అని విశ్లేషకులు చెబుతున్నారు.ఏది ఏమైనా ప్రజా సేవలో, పార్లమెంట్ అబివృద్ధిలో ఆయన మార్క్ తరతరాల ఉంటుంది అంటూ బాపట్ల ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు.

# రూరల్ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయండి



**పొదలకూరు(నెల్లూరు జిల్లా),కలంకౌంటర్ :** ఈనెల 25వ తేదీన ఆదివారం పట్టణంలోని బోగోలు కృష్ణారెడ్డి కళ్యాణమండపంలో జరగనున్న నెల్లూరు జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మెంటా వీరబ్రహ్మం గుప్తా కోరారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి సభాధ్యక్షులుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మొగళ్ళూరు వెంకట శేషయ్య, ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు వ్యవహరిస్తారన్నారు.పదిన్నర గంటలకు జ్యోతి ప్రజ్వలన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు వారిచే జరుగుతుందన్నారు .ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య, ప్రధాన కార్యదర్శి చందా వెంకటస్వామి, వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్ , రూరల్ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి తెలన్నాకుల ఆదినారాయణ, రూరల్ ఆర్యవైశ్య యుజన విభాగమ అధ్యక్షులు రాజ సురేంద్ర ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు .ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరివీధి.ప్రకాష్ రావు, ప్రధాన కార్యదర్శి షణ్ముఖరావు, మహాసభ కోశాధికారి శ్రీనివాస్ , మహాసభ చీఫ్ ఆర్గనైజర్ కోట గురుబ్రహ్మం ,తిరువీధి రాధాకృష్ణయ్య, మహాసభ కార్యవర్గ సభ్యులు వేణుగోపాలరావు, ఉపాధ్యక్షులు బొంతల వెంకటేశ్వర్లు, జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొండా ప్రవీణ్ శంకర్ ,యువజన సంఘం అధ్యక్షులు దూపకుంట్ల శబరి వరప్రసాద్ ,మహిళా అధ్యక్షురాలు కొప్పరావురి. రజిని పాల్గొంటారన్నారు. .జిల్లాలోని నలుమూలలా నుంచి ఆర్యవైశ్య సోదరులందరూ ఆర్యవైశ్యులు పండుగలాగా జరుపుకునే ఈ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య, పొదలకూరు మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు చిట్లూరు వెంకట సుబ్రహ్మణ్యం, రూరల్ యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజా సురేంద్రబాబు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తన్నీరు సురేష్ బాబు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుర్రం మీరా మధు , మండల ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు పైడా కామేశ్వరరావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ బ్రహ్మయ్య, రూరల్ ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను సందర్శించిన ఎస్టీ కమీషన్ చైర్మన్ శంకరరావు



**పార్వతీపురం,కలంకౌంటర్ :** విద్యార్థుల మృతిపై పాచిపెంట మండలం సరాయివలస, మక్కువ మండలం యర్రసామంతులవలస (వై యస్ వలస) గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ డి వి జి శంకర రావు శుక్రవారం సందర్శించారు. విద్యార్థుల మృతికి గల కారణాలను ఆరా తీశారు. విద్యార్థులకు అందుతున్న ఆహారం, వసతి సౌకర్యాలు తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి అందుతున్న ఆహారం, వసతి సౌకర్యాలు, విద్యా బోధన తదితర అంశాలను తెలుసుకున్నారు. ఆహారం బాగా తీసుకోవాలని హితవు పలికారు. ప్రోటీన్ కలిగిన పరిశుభ్రమైన ఆహారం అందించడంలో శ్రద్ధ వహించాలని వార్డెన్ ను ఆదేశించారు. విద్యా బోధన, విద్యార్థుల చదువు, సురక్షితతో పాటు ఆరోగ్యంపై దృష్టి అవసరమని, గిరిజన బిడ్డల ప్రాణాలు కాపాడుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, సురక్షిత చర్యలపై మరింత పటిష్టంగా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు గిరిజన విద్యకు, సౌకర్యా లకు వెచ్చిస్తుందని, అయినా ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం అన్నారు. ఇకపై ఇటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని, జరుగుతున్న పరిణామాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఆయన చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరమని, తరచూ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ఉన్నతాధికారులు తరచూ తనిఖీలు చేయడం వంటి చర్యలు చేపట్టాలని, క్రింద స్థాయి సిబ్బందిపై పర్యవేక్షణ ఉండాలన్నారు. వసతి గృహ నిర్వాహకులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గిరిజనులు తమ సమస్యల పట్ల సమర్పించిన వినతి పత్రాలను చైర్మన్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారి కొన్నెళ్ల శ్రీనివాస రావు, ప్రధాన ఉపాధ్యాయులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కురుక్షేత్రంలో సై అంటూ ముందుకు కదలాలి - నారా భువనేశ్వరి పిలుపు



**చిత్తూరు,కలంకౌంటర్ :** రానున్న ఎన్నికల కురుక్షేత్రం మనకు చాలా ముఖ్యమైనదని, తెలుగుదేశంపార్టీని గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సై అంటూ ఎన్నికల కురుక్షేత్రంలోకి దూకాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. సత్యేవేడు నియోజకవర్గం, నారాయణవనం మండలం, తుంబూరు గ్రామంలో పార్టీకార్యకర్త మునివేలు కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం అక్కడికి వచ్చిన కార్యకర్తలు, గ్రామస్తులతో భువనేశ్వరి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు, చంద్రబాబును వైసీపీ ప్రభుత్వం భయపెట్టి ఇంట్లో కూర్చోబెట్టాలని ప్రయత్నాలు చేస్తోందన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు, నిర్బంధాలు, అరెస్టులు, అక్రమాలతో ఇబ్బందులు పెట్టి బయటకు రాకుండా చేయాలని వైసీపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులను బయటకు రాకుండా చేసి, వచ్చే ఎన్నికల్లో ఏకపక్షంగా ఓట్లు వేయించుకుని గెలవాలని జగన్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. జగన్ పాలనలో ఇప్పటి వరకు వేలాదిమంది టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులతో పాటు అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారని, రాష్ట్రాన్ని, రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకునేందుకు తెలుగుదేశం కార్యకర్తలంతా సిద్ధం అనే వాళ్లకు ధీటుగా సై అంటూ ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో పసుపుజెండాను ఎగరేయాలని, కార్యకర్తలే మా కుటుంబానికి కొండంత బలమన్నారు. నేను ధైర్యంగా పర్యటన చేస్తున్నానంటే దానికి గల కారణం మీరున్నారనే నమ్మకమని, చంద్రబాబు పాలనలో రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందిందో మీకు తెలుసని, వైసీపీ పాలనలో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు.

# “మార్చి 1 నుంచి శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



**శ్రీశైలం,కలంకౌంటర్ :** శ్రీశైలంలో మార్చి 1 నుంచి 11 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. ఆలయ పరిసరాల్లో ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. దీనికి సత్రాల నిర్వాహకులు, భక్తులు సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు దిగిన చోట నుంచి ఆయా కూడళ్లకు వెళ్లేందుకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు.

# మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండలం సచివాలయాల కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరరావు నానమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈవిషయం తెలుసుకున్న శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు వైసీపీ నాయకులు,కార్యకర్తలు కలిసి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అడపా సుబ్బారావు కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సింహాద్రి

**మోపిదేవి,కలంకౌంటర్ :** జర్నలిస్ట్ అడపా సాయిబాబు తండ్రి అడపా సుబ్బారావుకు అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు నివాళులు అర్పించారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సుబ్బారావు మరణించారు. విషయం తెలుసుకున్న రమేష్ బాబు శుక్రవారం ఉదయం ఘంటసాల మండలంలోని శ్రీకాకుళం గ్రామంలో గల స్వగృహంలో సుబ్బారావు మృతదేహానికి ఎమ్మెల్యే రమేష్ బాబు నివాళులు అర్పించడంతో పాటు సాయిబాబును పరామర్శించారు.

# ఆహ్వానం



**హైదరాబాద్,కలంకౌంటర్ :** లోక కళ్యాణార్థమై అత్యంత వైభవముగా మానేపల్లి ఫ్యామిలీ ఆధ్వర్యములో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (యాదాద్రి తిరుమల) భువనగిరి లో శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి కరకముల చే జరగనున్న దేవాలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ ఆహ్వాన పత్రిక ను అందజేసిన మానేపల్లి రామరారావు.

# 26న సీఎం జగన్ చిత్తూరు జిల్లా కుప్పం పర్యటన



**అమరావతి,కలంకౌంటర్ :** ఈ నెల 26న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లా కుప్పం లో పర్యటించనున్నారు. రామకుప్పం మండలం రాజుపేట వద్ద కుప్పం కెనాల్‌కు నీటి విడుదల, అనంతరం శాంతిపురం మండలంలో బహిరంగ సభలో ముఖ్యమంత్రిపాల్గొననున్నారు. ఉదయం 8.15 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి రామకుప్పం మండలం రాజుపేట చేరుకుంటారు. అక్కడ కుప్పం కెనాల్‌కు నీటిని విడుదల చేసిన అనంతరం శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లికి చేరుకుంటారు. అక్కడ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగించిన తర్వాత సాయంత్రం తాడేపల్లి చేరుకుంటారు.

# ఎం ఎల్ సి అశోక్ బాబు ను పరామర్శించిన చంద్రబాబు



హైదరాబాద్,కలంకౌంటర్ : ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు ని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అపోలో ఆసుపత్రిలో పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# పరామర్శ..



తిరువూరు (ఎన్ టి ఆర్ జిల్లా),కలంకౌంటర్ : పట్టణ వ్యాపార ప్రముఖులు కొత్తూరు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యానికి గురై కోలుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, అమరావతి జే ఏ సి ఉద్యమ నాయకులు, తిరువూరు టిడిపి టికెట్ ఆశావహులు కొలికపూడి శ్రీనివాసరావు, టిడిపి, టిడిపి సీనియర్ నాయకులు ఆకుల ప్రసాద్, కోర్ కమిటీ సభ్యులు, సూరపనేని జయసింహ చిత్రం లో కొత్తూరు సత్యం కుమారులు టిడిపి కోర్ కమిటీ సభ్యులు కొత్తూరు ప్రసాద్, ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రెసిడెంట్ కొత్తూరు గంగబాబు వున్నారు.

# చండీ హోమం లో పేర్ని కుటుంబం



మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ : స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో చండీ హోమంలో పాల్గొన్న ఎం ఎల్ ఏ పేర్ని నాని, సతీమణి జయసుధ, తనయుడు పేర్ని కిట్టు.

# నేటి నుండి వాల్మీకి సంపూర్ణ రామాయణ ఉపన్యాస మహాయజ్ఞం ప్రారంభం

● ప్రవచకులు బ్రహ్మశ్రీ పొన్నూరు వేంకట శ్రీనివాసులు





ఒంగోలు,కలంకౌంటర్ : అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని పురస్కరించుకొని పవిత్ర మాఘమాసం సందర్భంగా వాల్మీకి రచించిన సంపూర్ణ రామాయణ ప్రవచన యజ్ఞం ఒంగోలు మండలం, వలేటివారిపాలెంలో వెలసిన శ్రీకోదండ రామస్వామి దేవస్థానం (రామక్షేత్రం) లో శ్రీప్రసన్నాంజనేయ స్వామి వారి దివ్య ఆశీస్సులతో పది రోజులపాటు ఏర్పాటు చేసినట్లు శ్రీకోదండ రామస్వామి దేవస్థానం అర్చక స్వామి నారాయణం కళ్యాణ చక్రవర్తి, భక్త బృందం తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, స్వర్ణకంకణ గ్రహీత, బ్రహ్మశ్రీ పొన్నూరు వేంకట శ్రీనివాసులుచే సంపూర్ణ రామాయణ ప్రవచన మహా యజ్ఞాన్ని ఈనెల 24వ తేదీ శనివారం మాఘ పౌర్ణమి మొదలు మార్చి మూడవ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు ఉపన్యాస యజ్ఞం ఉంటుందని అన్నారు. నాలుగవ తేదీ ఉదయం 9 గంటల నుండి నవమి సందర్భంగా శ్రీకోదండ రామస్వామి వారి కళ్యాణ మహోత్సవం, శ్రీరామ మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కనుక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వాల్మీకి సంపూర్ణ రామాయణ ప్రవచన యజ్ఞాన్ని విజయవంతం చేసి శ్రీకోదండ రామస్వామి అనుగ్రహానికి పాత్రులు కావలసిందిగా కోరారు.

# షరతులు లేని ప్రేమకు నిదర్శనం జాగిలాలు : డిజిపి రవిగుప్త





హైదరాబాద్,కలంకౌంటర్ : ఏ రకమైన షరతులు లేని ప్రేమకు జాగిలాలు నిదర్శనమని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి గుప్తా అన్నారు. మొయినాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ ఇంటలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ(ఐఐటిఏ)లో శుక్రవారం నాడు 23 వ పోలీసు జాగిలాల పాసింగ్ ఔట్ పరేడ్ జరిగింది. కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి గుప్త ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ....జాగిలాలు ఆప్యాయతకు, ప్రేమకు ప్రతీకలుగా అభివర్ణించారు. పోలీసులు దర్యాప్తు చేసి చేదించిన కేసులలో జాగిలాల పాత్ర కీలకమని అన్నారు. ఎన్నో కేసుల దర్యాప్తులో జాగిలాలు నిందితులను పట్టుకోవడంలో పోలీసులకు సహకరించాయని తెలిపారు. పాసింగ్ అవుట్ పరేడ్ లో జాగిలా లు కనబరుస్తున్న ప్రతిభ, క్రమశిక్షణలను చూసి ముగ్ధుడనయ్యానని అన్నారు. ఐఐటిఏ అందిస్తున్న శిక్షణ దేశంలోనే ఎంతో పేరు తెచ్చిందని, వివిధ రాష్ట్రాల పోలీసు అధికారులు తమ రాష్ట్ర జాగిలాలకు శిక్షణ ఇప్పించాలని కోరుతున్నారని ఆయన తెలియజేశారు. ఇప్పటికే పలు రాష్ట్రాల జాగీలాలకు ఐఐటిఏ శిక్షణ ఇస్తుందని పేర్కొన్నారు .ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ సిబ్బంది ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఇటీవల జాతీయ స్థాయి డ్యూటీ మీట్ లో పథకాలు సాధించారని ప్రశంసించారు. ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ.... దేశంలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ పేరు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ సాధించిన విజయాలలో పోలీస్ జాగిలాలు ప్రశంసాపూర్వక పాత్రను నిర్వహించాయని వెల్లడించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఐఐటిఏ సిబ్బంది ఎంతో ప్రగతి సాధించిందని కొనియాడారు. ఐఐటిఏ కృషిని ఇతర రాష్ట్రాల పోలీస్ అధికారులు ప్రశంసించడంలో అతిశయోక్తి లేదని, వారి శ్రమకు ఇది నిదర్శనమని అభివర్ణించారు. భవిష్యత్తులో ఐఐటిఏ సిబ్బంది మరిన్ని విజయాలు సాధించాలని అడిషనల్ డిజిపి ఆకాంక్షించారు. ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ డిఐజి తఫ్సీర్ ఇక్బాల్ ప్రారంభోపన్యాసం చేస్తూ... బీహార్ ,మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి పంపిస్తున్న పోలీస్ జాగిలాలకు ఐఐటిఏ లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 21 జాగిలాలు 28 మంది కేనైన్ హ్యాండర్ల పాసింగ్ అవుట్ పరేడ్లో పాల్గొంటున్నట్లుగా తెలిపారు. ట్రాకర్, స్నిప్పర్ ,అసాల్ట్ మరియు నార్కోటిక్ ఫీల్డులో శిక్షణ కొనసాగిందన్నారు. జాగిలాలలో లాబ్రడార్, జర్మన్ షెఫర్డ్ ,బెల్జియన్ ,మలినోయిస్ కాకర్ పానియల్ జాతులు ఉన్నాయన్నారు. 2004వ సంవత్సరంలో 11 జాగిలాలతో ప్రారంభమైన శిక్షణ కార్యక్రమం దాదాపు 771 జాగిలాలకు ఇప్పటివరకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన జాగిలాలకు వాటి హండర్లకు బహుమతి ప్రధానం చేశారు .అనంతరం జాగిలాలు వివిధ ప్రదర్శనలు ఇచ్చాయి . సెల్యూట్ ,ఫ్లవర్ బొకే డ్రిల్స్ , ఒబిడియన్స్ , రెఫ్యూజల్ ఆఫ్ ఫుడ్, లగేజ్ సెర్చ్, క్రాస్ వాక్ ,క్రైమ్ సీన్ డ్రిల్ ,క్యాచ్ ఆఫ్ ఎవిడెన్స్ ప్రదర్శనలు ఇచ్చాయి ఈ సందర్భంగా డ్రోన్ షో ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన క్రికెట్ గ్రౌండ్ కు డిజిపి ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఐజిపి మరియు ఎం.డి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎం రమేష్, ఆర్పి ఎఫ్ ఐజీపీ అరోనా సింగ్ ఠాకూర్, ఆర్పిఎఫ్ డిఐజి ఎస్. జెడ్ ఖాన్ , ఇంటెలిజెన్స్ ఎస్పీ భాస్కరన్ , రాజేంద్రనగర్ డిసిపి సి.హెచ్ శ్రీనివాస్, ఐఐటిఏ ఇన్చార్జి ప్రిన్సిపల్ అరవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 27న అయోధ్యకాశి యాత్ర



కందుకూరు,కలంకౌంటర్ : కందుకూరు డిపో వారి అయోధ్య, కాశి యాత్ర బస్సు మార్చి 27/3/2024 సాయంత్రం ఎనిమిది గంటలకు కందుకూరు ఆర్టీసీ డిపో వద్ద నుండి బయలుదేరనని డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి తెలిపారు.ఈ యాత్ర నందు 1, పిఠాపురం 2, అన్నవరం 3,సింహాచలం 4,అరసవల్లి 5,భువనేశ్వర్ 6,పూరి 7,కోణార్క్ 8,జాజిపూర్ 9,గయా 10,బుద్ధగయ 11,వారణాసి 12,అయోధ్య 13,నైమిశారణ్యం14,అలహాబాద్ 15,ప్రయాగ త్రివేణి సంగమం16,సీతామడి మొదలగు పుణ్యక్షేత్రంలను దర్శించుకొనవచ్చునని, ఈ యాత్ర 11 రోజులు ఉంటుందని ఆయన తెలిపారు. ఒక్కరికి టిక్కెట్ ఒకరికి 13000/- ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం,సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేయబడునని మేనేజర్ తెలిపారు.ఆటో ఖర్చులు వసతిరూముల ఖర్చులు ఎవరి వారే భరించవలెనని అన్నారు. కావున భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి భక్తులకు విజ్ఞప్తి చేశారు.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ డి ఎం ...9959225698, డీఎంఈ 9502009270, మార్కెటింగ్ కోఆర్డినేటర్ 7382889870 యాత్రకు వచ్చే భక్తులు పై నెంబర్లను సంప్రదించవలెనని మేనేజర్ తెలిపారు.

# 25 న 'ప్రబంధ యుగకర్త ఎర్రా ప్రెగడ' గ్రంథావిష్కరణ

● నెరవేరిన చదలవాడ లక్ష్మీ నరసింహా రావు చిరకాల ఆకాంక్ష

ఒంగోలు,కలంకౌంటర్ : పద్య సారస్వత పరిషత్ జాతీయ అధ్యక్షులు..బహు గ్రంథకర్త ..ప్రముఖ కవి.. మహా కవి ఎర్రన వంశీయులు చదలవాడ లక్ష్మి నరసింహా రావు పరిశోధనాత్మక దృష్టితో జీవిత కాలపు తపస్సుగా భావించి శ్రమించి రచించిన 'ప్రబంధ యుగ కర్త ఎర్రా ప్రెగడ' గ్రంథావిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 25 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఒంగోలులోని రంగా రాయుడు చెరువు వద్ద గల బ్రాహ్మణ సేవా సమితి కమ్యూనిటీ హాలులో నిర్వహిస్తున్నట్లు పద్య సారస్వత పరిషత్ జిల్లా శాఖ అధ్యక్షులు మాగంటి శ్రీరామమూర్తి, సంస్థ ప్రధాన కార్యదర్శి పింగళి పూర్ణ చంద్ర రావు వెల్లడించారు. గ్రంథ ఆవిష్కరణ సభకు మాగంటి శ్రీరామ మూర్తి అధ్యక్షత వహిస్తారు. బ్రిటానియా కంపెనీ విశ్రాంత అధికారి చదలవాడ బాబా జ్యోతి ప్రజ్వలన నిర్వహిస్తారు. ఒంగోలు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ జీ వి సుబ్బారెడ్డి గ్రంథావిష్కర్తగా పాల్గొంటారు. ' గురు సహస్రావధాని ' డాక్టర్ కడిమిళ్ళ వరప్రసాద్ గ్రంథ సమీక్షకులుగా విచ్చేస్తారు. కృతికర్త చదలవాడ లక్ష్మీ నరసింహారావు, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, శతావధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యం విశిష్ట అతిథులుగా పాల్గొంటారు. ప్రముఖ లలిత సంగీత గాయకులు భాగి కృష్ణ మూర్తి ఎర్రనకు పద్య గానాంజలి సమర్పిస్తారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు, కళామిత్ర మండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మ రావు, సృజన సాహిత్య సంస్థ అధ్యక్షులు గాడేపల్లి దివాకర్ దత్తు , సృజన పూర్వాధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి , నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ, అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి, విశ్వ కళాభారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ ఆత్మీయ అతిథులుగా విచ్చేస్తారు. సాహిత్యాభిమానులు.. కవులు.. రచయితలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రంథావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పద్య సారస్వత పరిషత్ నిర్వాహకులు కోరారు.

# సీసీఎల్‌కు హైదరాబాద్ ఆతిథ్యం

● బాలీవుడ్, టాలీవుడ్ సెలబ్రెటీలు ఆడనున్నారు ● ఉచితంగా 10 వేల మంది కాలేజీ విద్యార్థులకు ఎంట్రీ ● హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు

హైదరాబాద్,కలంకౌంటర్ : సెలబ్రెటీ క్రికెట్ లీగ్ (సీసీఎల్)కు ఆతిథ్యమిచ్చేందుకు హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం ముస్తాబువుతుందని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు వెల్లడించారు. ఈ లీగ్ తొలి అంచె మ్యాచ్‌లు షార్జాలో జరుగుతుండగా, వచ్చే నెల 1వ తేదీ నుంచి 3 తేదీ వరకు జరగనున్న రెండో అంచె పోటీలు హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ లీగ్‌లో ఆడేందుకు బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌తో పాటు దేశంలోని పలువురు సినీ ప్రముఖులు, తారలు హైదరాబాద్ విచ్చేస్తున్నారని చెప్పారు. 10 వేల మంది కాలేజ్ విద్యార్థులకు ఫ్రీ ఈ మ్యాచ్‌లను హైదరాబాద్, తెలంగాణ కాలేజీ విద్యార్థులకు ఉచితంగా చూపించాలనే తన తాపత్రయంతో సీసీఎల్ వారిని కోరగా, అడగ్గానే అంగీకరించారని జగన్‌మోహన్ రావు తెలిపారు. దీంతో రోజుకు పది వేల మంది కాలేజీ (ఇంటర్మీడియేట్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, మెడికల్) విద్యార్థులను స్టేడియంలోకి ఉచితంగా అనుమతిస్తామని చెప్పారు. ఆసక్తి గల కళాశాలల ప్రిన్సిపాల్స్ హెచ్‌సీఏ ఈమెయిల్ hca.ccl2024@gmail.com కు తమ విద్యాసంస్థల నుంచి ఎంత మంది వస్తున్నారో విద్యార్థుల పేర్లతో సహా ఈమెయిల్ చేయాలని సూచించారు. స్క్రూట్నీ అనంతరం తమ సిబ్బంది వారికి ప్రత్యుత్తరం ఇస్తారని తెలిపారు. మ్యాచ్‌లకు విచ్చేసే విద్యార్థులు ఐడీ కార్డులతో రావాల్సి ఉంటుందని చెప్పారు.

**హైదరాబాద్ ఆరు మ్యాచ్‌లు..** హైదరాబాద్‌లో మొత్తం ఆరు మ్యాచ్‌లు జరగనున్నాయని జగన్‌మోహన్ రావు చెప్పారు. ఇందులో హీరో అక్కినేని అఖిల్ కెప్టెన్సీలోని టాలీవుడ్ టీమ్ తెలుగు వారియర్స్ కూడా ఆడుతోందని తెలిపారు. రోజుకు రెండు మ్యాచ్‌లు చొప్పన మూడ్రోజులు ఆరు మ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ముంబై హీరోస్, కేరళ స్ట్రయికర్స్, భోజ్‌పురి దబాంగ్స్, బెంగాల్ టైగర్స్, చెన్నై రైనోస్, కర్ణాటక బుల్డోజర్స్, పంజాబ్ డి షేర్ జట్లు తలపడనున్నాయని తెలిపారు. ప్రతి టీమ్ తరఫున ఆయా సినీ ఇండస్ట్రీ సెలబ్రెటీలు ఆడనున్నారని జగన్ మోహన్ రావు చెప్పారు.

# శ్రీ అంకమ్మ తల్లి ఆలయ అనివేటి మండప నిర్మాణానికి రూ 5116/-లు విరాళం

కందుకూరు,కలంకౌంటర్ :కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ శ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు కోట్ల రూపాయలతో మొదటి దశ నిర్మాణం పూర్తయింది.4 కోట్ల రూపాయలతో నిర్మించే అనివేటి మండపనిర్మాణానికి శుక్రవారం దండే వీరాస్వామి ధర్మపత్ని కోటేశ్వరమ్మ చిన్న కుమారుడు రమేష్ కోడలు మంజూష 5116 /-రూపాయలు అనివేటి మండపం కు విరాళం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొండూరి వసంతరావుకు అందజేశారుఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరించిన భక్తులకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయి వసంతరావు అన్నారు.

# చంద్రబాబు కోసం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్సీ శ్రీకాంత్



కందుకూరు,కలంకౌంటర్ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని 2024 ఎన్నికల్లో కుప్పం నుంచి లక్ష ఓట్ల మెజారిటీతో గెలవడంతో పాటు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని రాళ్ళబుదుగురు మసీదులో శుక్రవారం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ . ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ముస్లింలకు ప్రత్యేక స్థానం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని, అలాంటి తెలుగుదేశం పార్టీ వైపే రాష్ట్రంలోని ముస్లింలందరూ ఉంటారన్నారు. మసీదులో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, మైనారిటీ నేత జాకీర్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కొండపి గ్యాస్ ఏజెన్సీలో ఆకస్మికతనికి



కొండేపి, కలంకౌంటర్ : ప్రకాశం జిల్లా కొండేపి లో శ్రీ సాయిరాం గ్యాస్ ఏజెన్సీ హెచ్.పీ గ్యాస్ కంపెనీపై గ్యాస్ సిలిండర్ పై వినియోగదారుల నుండిఅదనంగా 40 రూపాయలు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో ఆకస్మికంగా తనిఖీ చేసిన భూ సేకరణ స్పెషల్ కలెక్టర్ ఝాన్సీ 40 మంది గ్యాస్ వినియోదారులు విచారించగా సిలిండర్ కన్నా అదనంగా 30 రూపాయలు వసూలు చేస్తున్నట్టు విచారణలో తేలిందని డిప్యూటీ కలెక్టర్ కె ఝాన్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో. వెలుగొండ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్పెషల్ ఆఫీసర్ ఎన్ఫోర్స్మెంట్ సింగరాయకొండ డిటి కె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# శంకుస్థాపన





మచిలీపట్నం,కలంకౌంటర్ : మచిలీపట్నం 6,11,8 డివిజన్ లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, వైసీపీ నియోజకవర్గం ఇంచార్జి పేర్ని కిట్టు తదితరులు.

# ప్రతీ అడుగు పేదల సంక్షేమం కోసమే

● అక్కచెల్లెమ్మలను మిలీనియర్లుగా చేస్తున్నాం● నామినేటెడ్ పదవుల్ని చట్టం చేసి 50 శాతం పేదల చేతుల్లో పెట్టాం● రాష్ట్రంలో 20 లక్షల ఇళ్లు నిర్మించాం● ప్రకాశం జిల్లా ఒంగోలులో పేదల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



















**ఒంగోలు,కలంకౌంటర్ :** రెండు లక్షల యాభై ఐదు వేల కోట్ల రూపాయలు ఇంటింటికీ అందించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఒంగోలు బహిరంగ సభలో మాట్లాడుతూ గతంలో అందని నామినేటెడ్ పదవుల్ని చట్టం చేసి 50 శాతం పేదల చేతుల్లో పెట్టామన్నారు. ఎమ్మెల్యేలకు, ఐఎఎస్ అధికారులకు ఇచ్చే నిబంధనల ప్రకారమే పేదలకు ఇళ్ళ పట్టాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. పది సంవత్సరాల తరువాత అమ్ముకునే హక్కు లబ్దిదారులకు లభిస్తాయన్నారు. ప్రతిపక్ష పార్టీలు సృష్టించిన అవరోధాలు దాటుకుని పని చేస్తున్నామని జగన్ అన్నారు. ప్రైవేటు లే లేఔట్‌లకి ధీటుగా ఊళ్లు నిర్మిస్తున్నామని జగన్ తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఇళ్లు నిర్మాణం జరుగుతోందన్నారు. అక్కచెల్లెమ్మలను మిలీనియ ర్లుగా చేస్తున్నామన్నారు.

**1191 కేసులు వేశారు :** రెండు లక్షల కోట్ల నుంచి మూడు లక్షల కోట్లు ఇళ్ళ కోసం ఖర్చు చేస్తున్నామని జగన్ మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఒక సెంటు స్థలం కూడా ఇవ్వలేదన్నారు. పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వకుండా రాక్షసుల్లా అడ్డుకునేందుకు చంద్రబాబు, ఆయన మనుషులు 1191 కేసులు వేశారన్నారు. పెత్తందారి బాబు పేదలకు ఇచ్చింది కన్నీళ్లేనన్నారు. ఒక్క ఒంగోలులోనే 21 వేల మంది పేదలకు ఇళ్ళ స్థలాలు ఇస్తున్నామన్నారు. ఒంగోలులో ఇళ్ళ స్థలాలు ఇవ్వకుండా అడ్డుకునేందుకు చంద్రబాబు కోర్టులో కేసు వేశాడన్నారు. రూ.334 కోట్లతో ఒంగోలులో రోజూ తాగు నీరు అందించేందుకు శంఖుస్థాపన చేశామన్నారు. అమరావతి రాజధానిలో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇస్తుంటే అడ్డుకున్నారని జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇదే సమయంలో దేశ చరిత్రలోనే 31 లక్షల మంది పేదలకు ఇ?ళ్ల పట్టాలు ఇచ్చాం. 58 నెలల కాలంలో పేదల బతుకులు మారాలని అడుగులు వేశాం. ప్రతీ అడుగు పేదల సంక్షేమం కోసం వేశామన్నారు. చరిత్రలోనే తొలిసారిగా పేదలకు ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ జరిగాయి. ఇళ్ల స్థలాలపై లబ్ధిదారులకు సర్వహక్కులు కల్పిస్తున్నాం. పేదల కోసం పెత్తందారులపై అనేక పోరాటాలు చేశామన్నారు.

## మే నెలలో సీఎంగా జగన్ ప్రమాణం చేయకుండా ఆపగలిగే శక్తి రాష్ట్రంలో ఏ పొలిటిషన్ కు లేదు - ఎం ఎల్ ఏ కొడాలి నాని



**గుడివాడ (గుడ్లవల్లేరు),కలంకౌంటర్ :** గుడ్లవల్లేరు గ్రామంలోని పాల కేంద్రం కమ్యూనిటీ హాల్లో మండల పరిధిలోని వాలంటీర్లకు వందనం కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొడాలి నాని మండల పరిధిలో ఉత్తమ సేవలు అందించిన గ్రామ వాలంటీర్లకు సేవ వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలను అందజేసి, ప్రోత్సాహక నగదు బహుమతులతో సన్మానించారు. సాంకేతిక కారణాలతో అర్హత కోల్పోయిన 6గురు వాలంటీర్లకు 90 వేల సొంత నగదును ప్రోత్సాహకంగా ఎమ్మెల్యే కొడాలి నాని ప్రకటించారు. తొలుత ఎమ్మెల్యే కొడాలి నానికు, పుష్పగుచ్చాలు అందజేసి మండలంలోని ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం సభలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, వైసీపీ నేతలు, వాలంటీర్లకు అబివాదం చేస్తూ ఎమ్మెల్యే కొడాలి నాని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి మేలు చేసే సీఎం జగన్ కు ప్రజలందరూ మద్దతు తెలపాలని కొడాలి నాని విజ్ఞప్తి చేశారు. దొంగ వాగ్దానాలు చెప్పేందుకు మరోసారి ప్రజల వద్దకు చంద్రబాబు మాయమాటలను ప్రజలు నమ్మవద్దన్నారు.వాలంటీర్లు వైసిపి కార్యకర్తలని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి, కానీ మేము అలా అనుకోవడం లేదని కొడాలి నాని స్పష్టం చేశారు.ఏ ప్రభుత్వం అయితే మంచి చేస్తుందో వాలంటీర్లు ప్రజలకు తెలియజేయాలన్నారు. వాలంటీర్ల భాగస్వామ్యంతో నేను గెలిచానని జగన్ భావించేలా వాలంటీర్లు కృషి చేయాలని కొడాలి నాని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్, వైస్ ఎంపీపీ సాయన రవి,ఎంపీటీసీలు సీరం రాధాకృష్ణ వేణి,పెనుమాల పూర్ణ కవిత, ఈడే లక్ష్మి ,మెరుగు నాగేంద్రంమండ దిలీప్, ముక్కు సోమేశ్వరరావు , మట్ట కమలసర్పంచ్లు గోసాల జ్యోతి, ముత్యాల జ్యోతి, మేడేపల్లి రవి, వీరనాల లక్ష్మణరావు,కాలిశెట్టి అర్జున్ రావు,మండల బూత్ కమిటీ కన్వీనర్ కోటప్రోలు నాగు ,మండల సచివాలయాల కన్వీనర్ కొత్తూరి లక్ష్మీనారాయణ , వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు పెన్నేరు ప్రభాకర్ రావు,శ్రీ కొండలమ్మ వారి దేవస్థాన కమిటీ చైర్మన్ శేషం గోపి,మండల యువజన విభాగ అధ్యక్షుడు గుదే రవి,వైసిపి నాయకులు పాలేటి చంటి, పెన్నేరు ప్రభాకర్ రెడ్డి, జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, గుదే రవి, డాక్టర్ ఆర్కె, ఘంటా సురేష్, అబ్దుల్ రహీం , కనుమూరి రామిరెడ్డి, దుగ్గిరాల శేషు,కుటుంబరావు,మహా రెడ్డి మురళి, హనుమంతరావు, సాయన హరి, కోటప్రోలు బాబురావు, పెనుమాల రంగారావు, కొడాలి సుధాకర్, కొమ్మనబోయిన రవిశంకర్, పిన్నమనేని రాఘవేంద్ర, కొడాలి శివ,కుంచపర్తి సాయి, చలమయ్య, చిరంజీవి నందీశ్వర రావు , రేమల్లి ప్రసాద్, నందివాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కొండపల్లి కుమార్ రెడ్డి,మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఎప్పుడో ఆస్తులు పంచారు : ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి రోజా

**తిరుమల,కలంకౌంటర్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చీఫ్ వైఎస్ షర్మిళ కు రాజకీయ అవగాహన లేదని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి రోజా అన్నారు. వైఎస్ఆర్ ఎప్పుడో జగన్, షర్మిళకు ఆస్తులు పంచారని రోజా తెలిపారు. శుక్రవారం మంత్రి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు అధికారంలో వున్నప్పుడు భర్తీ చెయ్యని డీఎస్సీ పోస్టులను జగన్ భర్తీ చేశారన్నారు. 6100 పోస్టుల భర్తీకి ప్రస్తుతం జగన్ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. తెలంగాణ బిడ్డని, అక్కడి ప్రజలకు అండగా ఉంటానని, నాలుగున్నరేళ్ల తరువాత షర్మిళ ఏపీకీ వచ్చి నానా యాగి చేస్తున్నారన్నారు.

## కృష్ణాజిల్లా గుడివాడ కొమ్ము శ్రీనివాసరావుకి డాక్టరేట్

**గుడివాడ,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా గుడివాడ కొమ్ము శ్రీనివాసరావుకి డాక్టరేట్. స్థానిక గుడివాడ మరియు బెజయవాడ బార్ అసోసియేషన్ అడ్వకేట్ గా చేస్తున్న మరియు ప్రముఖ భారతి కామర్స్ కాలేజి అధినేత . కొమ్ము శ్రీనివాసరావుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం పి హెచ్ డి డిగ్రీని ప్రధానం చేశారు కానూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ విభాగ పతి ఆచార్య డా. వి నరసింహారావు పరిశోధన నిర్దేశకత్వంలో కొమ్ము శ్రీనివాసరావు ఈ పరిశోధన కొనసాగించారు ఆంధ్రప్రదేశ్లోని పాడి పరిశ్రమ ఆర్థిక పనితీరు అంశం సంబంధించి సమర్పించినందుకు ఈ పి హెచ్ డి ని ప్రధానం చేసింది ఈ పరిశోధనలకు సంబంధించిన రెండు పరిశోధన పత్రాలను కూడా ప్రముఖ జర్నల్ లో ప్రచురించడం జరిగింది . కొమ్ము శ్రీనివాసరావు డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. ఏవి రత్న ప్రసాద్ మరియు బెజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు .గుడివాడ బార్ అసోసియేషన్ సభ్యులు మరియు విద్యార్థులు డా. కొమ్ము శ్రీనివాసరావుకు అభినందనలు తెలియజేశారు



## పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలి : డిప్యూటీ సీఎం భట్టి

● ఐదు ఏండ్లుగా పునరుత్పాదక పాలసీ లేకపోవడంతో రాష్ట్రానికి నష్టం● ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో సౌర విద్యుత్తు ఉత్పత్తికి ఏర్పాట్లు● సాగునీటి జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు● ప్రజాభవన్‌లో టిఎస్ రెడ్కో అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష





**హైదరాబాద్,కలంకౌంటర్ :** మారుతున్న కాలమాన పరిస్థితులు, కేంద్రం ఇతర సంస్థల నుంచి అందుతున్న ఆర్థిక సహాయం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం ప్రజాభవన్ లో పునరుత్పాదకక విద్యుత్తు ఉత్పత్తిపై టి.ఎస్ రెడ్కో అధికారులతో డిప్యూటి సీఎం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాలుష్య రహిత విద్యుత్తు ను ఉత్పత్తి చేయడానికి పుణరుత్పాదక విద్యుత్తు వనరులపై దృష్టి కేంద్రీకరించాలని అధికారులను అదేశించారు. పుణరుత్పాదక విద్యుత్తు పెంచుకునేందుకు బహిరంగ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జలాశాయాలను గుర్తించి అవసరమైన ప్రతిపాదనలు వెను వెంటనే సిద్ధం చేయాలని చెప్పారు. గ్రీన్ పవర్ ఉత్పత్తికి అవసరమైన అన్ని శాఖలను భాగస్వాములుగా చేసి త్వరలో సమీక్ష చేస్తామన్నారు. గత ఐదు ఏండ్లుగా రాష్ట్రంలో పుణ-రుత్పాదక విద్యుత్తు పాలసీ లేకపోవడం మూలంగా రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ప్రత్యేక పాలసీ లేకపోవడం మూలంగా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వినియోగించుకోలేకపోయామని, కాలమాన పరిస్థితుల్లో పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించుకోలేకపోయామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి రంగంలో వస్తున్న మార్పులను గుర్తించి రాష్ట్రంలో వాటిని విస్తృతంగా ఆచరణలో పెట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో పవన విద్యుత్తు ఉత్పత్తికి ఎంత మేరకు అవకాశం ఉంది, ప్రస్తుతం ఈ రంగంలో ఏ మేరకు ఉత్పత్తి జరుగుతుందన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్తు సబ్ స్టేషన్లలో ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన చార్జింగ్ స్టేషన్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యుత్తు సంస్థలకు ఏ మేరకు ఆదాయం సమకూరింది, రాష్ట్రంలోని ఇతర సబ్ స్టేషన్లలో చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఉన్న ఇబ్బందులు, వాటిని తొలగించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి సమీక్షలో చర్చించారు. రాష్ట్రంలో మన ఊరు మన బడి కింద 1521 పాఠశాలలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా వీటిలో ఎన్ని పాఠశాలల్లో ఇప్పటి వరకు సోలార్ రూఫ్ టాప్ పనులు పూ-ర్తయ్యాయి, ఎంత మేరకు విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నరన్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీలో, సోషల్ వెల్ఫేర్ సంస్థల్లో ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్ టాప్ పని తీరు గురించి ఆరా తీశారు. భారీ, మధ్యతరహా సాగు నీటి జలాశాయాల్లో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి చేసిన ప్రణాళికల్లో ప్రగతి లేకపోవడానికి గల కారణాలను విశ్లేషించారు. త్వరలో సాగునీటి శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని అందుబాటులోకి తెచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. గిరిజనులకు చేయూతను ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పీఎం జన జాతి ఆదివాసి సోలార్ ప్రాజెక్టు విశేషాలు, రాష్ట్రంలో ఆప్రాజెక్టు అమలుకు అవకాశాలు ఫలితంగా గిరిజనులకు చేకూరే ప్రయోజనాన్ని అడిగి తెలుసుకున్నారు. పుణరుత్పాదక విద్యుత్తు పాలసీని రాష్ట్రంలో తీసుకురావడానికి త్వరలో విద్యుత్తు సంబంధిత శాఖల ఉన్నత అధికారులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టి.ఎస్ రెడ్కో వైస్ అండ్ చైర్మెన్ జానయ్య, సింగరేణి సంస్థల చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, టి.ఎస్ రెడ్కో జనరల్ మేనేజర్ జిఎస్‌వి ప్రసాద్, ప్రాజెక్టు డైరెక్టర్లు రామకృష్ణ, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగన్ అక్రమ ఇసుక దోపిడిపై టీడీపీ- జనసేన ఆందోళనలు



**అమరావతి,కలంకౌంటర్ :** జగన్ రెడ్డి అక్రమ ఇసుక దోపిడిపై శనివారం టీడీపీ, జనసేన కూటమి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతున్నట్లు ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

● ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

వైసీపీ అధికారంలోకి రాగానే టీడీపీ ఇచ్చిన ఉచిత ఇసుకను రద్దు చేసి ఇసుక మాఫియాతో జగన్ రెడ్డి ఐదేళ్లలో రూ. 50 వేల కోట్ల లూటీకి పాల్పడ్డారని చెప్పారు. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలు నిజమేనని అక్రమ తవ్వకాల ఫొటోలు, నకిలీ బిల్లు పుస్తకాలు, తదితర ఆధారాలతో సహా కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ (ఎంఓఈఎఫ్), ఎన్జీటి నిర్ధారించాయని, అయినా జగన్ రెడ్డి మాత్రం ఇసుక దోపిడిని ఆపటం లేదని మండిపడ్డారు. ఏపీ వ్యాప్తంగా వైసీపీ నేతల కనుసన్నల్లో 500కి పైగా ఇసుక రీచ్‌ల్లో అక్రమంగా అనుమతి లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని చెప్పారు. ఈ అక్రమ ఇసుక తవ్వకాలు జరిగే ప్రాంతాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన కూటమి నేతలు, కార్యకర్తలు ఆందోళనలు నిర్వహిస్తారని తెలిపారు. ఇందులో భాగంగా టీడీపీ, జనసేన శ్రేణులు ఇసుక రీచ్‌ల వద్ద నిరసనలు తెలపటంతో పాటు వైసీపీ అక్రమ ఇసుక దోపిడికి సంబంధించిన ఫొటోలు, సెల్ఫీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అచ్చెన్నాయుడు అన్నారు.

## ప్రజాధనంతో జగన్ హెలికాప్టర్లు ఎలా సమకూర్చుకుంటారు?

● జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**తాడేపల్లిగూడెం,కలంకౌంటర్ :** ఈ నెల 28న జనసేన-టీడీపీ సభ నిర్వహిస్తోందని.. ఉమ్మడి ప్రణాళికలను సభ ద్వారా వెల్లడించబోతున్నామని జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం కాదు.. రాష్ట్ర భవిష్యత్ కోసమే తమ పొత్తు అని వివరించారు. ప్రజా ధనంతో జగన్ హెలికాప్టర్లు ఎలా సమకూర్చుకుంటారని ప్రశ్నించారు. దిగిపోయే ముందు కూడా జగన్ ఖజానా ఖాళీ చేస్తున్నారు. వైసీపీ ప్రచారం కోసం ప్రభుత్వ ధనం ఎలా వాడతారు? హెలికాప్టర్లను అద్దెకు తీసుకోవడంపై విచారణ చేపట్టాలి. జనసేన, టీడీపీతో భాజపా కలవాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సాయం అవసరమని నాదెండ్ల మనోహర్ అన్నారు.

## వైసీపీ కనుమరుగు కావడం ఖాయం : మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**పల్నాడు,కలంకౌంటర్ :** సీఎం జగన్‌రెడ్డికి పేదల ఉసురు తగిలి రాబోయే ఎన్నికల్లో వైసీపీ కనుమ-రుగు కావడం ఖాయమని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. గృహ నిర్మాణంపై ప్రభుత్వానికి పుల్లారావు శుక్రవారం సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. టిడ్కో ఇళ్ల వద్ద టీడీపీ - జనసేన నాయకులతో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయంలో రికార్డు స్థాయిలో గృహనిర్మాణాలు జరిగాయని తెలిపారు. టిడ్కో ఇళ్ల సముదాయంలో అన్ని వసతులు ఆనాడే కల్పించామని చెప్పారు. వైసీపీ పాలనలో 500 కుటుంబాలు కూడా ఇళ్లలోకి రాలేదని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా టిడ్కో ఇళ్ల సముదాయం మారిందని మండిపడ్డారు. ఐదేళ్లలో వైసీపీ కట్టిన ఇళ్లెన్ని? అవి ఎక్కడ? జవాబు చెప్పగలరా? అని ప్రశ్నించారు. పేదల ఉసురు తగలబట్టే ఆరు నెలల ముందే వైసీపీ నేతలు గుంటూరు పారిపోయారని ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు.

## నిజం గెలవాలి





**చిత్తూరు,కలంకౌంటర్ :** కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామిని దర్శించుకున్న నారా భువనేశ్వరి. మంగళవాయిద్యాల నడుమ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, అధికారులు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన భువనమ్మ. స్వామివారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు, జ్ఞాపికలు అందించిన ఆలయ అర్చకులు, అధికారులు. కాణిపాకం ఆలయంలోని ఆంజనేయస్వామిని దర్శించుకున్న భువనమ్మ. గోశాలలో గోవులకు పూజ చేసి, గోసేవ చేసుకున్న భువనేశ్వరి.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com

# వాలంటీర్లకు మంత్రి తానేటి వనిత చేతుల మీదుగా అవార్డుల ప్రదానం





**ద్వారకా తిరుమల,కలంకౌంటర్ :** దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ప్రవేశపెట్టి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ సువర్ణయుగం నెలకొల్పారని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. వాలంటీర్లు జీతం కోసం పనిచేసే ఉద్యోగులు కాదని.. గౌరవ వేతనం తీసుకుంటూ ప్రజా సేవ చేస్తున్నారనితెలిపారు. శుక్రవారం ద్వారకా తిరుమల మండలం గొల్లగూడెంలో బొండాడ గార్డెన్స్ లో నిర్వహించిన ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ప్రధానం మండలస్థాయి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని 405 మంది వాలంటీర్లకు ఆవార్డులు ప్రదానం చేసి పేరు పేరున పలకరించారు. గ్రామాల వారీగా అందరి వాలంటీర్లకు సన్మానం చేసి గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. అవినీతి, వివక్షకు తావు లేకుండా సేవలందిస్తున్న వాలంటీర్ల సేవలను గుర్తించి వారికి ప్రోత్సాహకంగా అవార్డులను అందించడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం ఆశయ సాధనకు వాలంటీర్లు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవన్నారు. వరుసగా మూడవ ఏడాది వాలంటీర్లకు వందనం పేరుతో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేయడం ఎంతో సంతోషకరమన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అందజేయాలన్నారు. అవినీతి, వివక్షకు తావు లేకుండా పారదర్శకంగా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలో, గ్రామ, వార్డు సచివాలయాలకు, ప్రజలకు మధ్య సంధానకర్తలుగా వ్యవహరించిన వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను అందించడం జరుగుతోందన్నారు. వాలంటీర్లు మరింత బాధ్యతగా ప్రజలకు సేవలు అందించాలని హోంమంత్రి సూచించారు అవార్డుల ప్రదానోత్సవం లో భాగంగా సేవా వజ్ర కింద సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జ్, మెడల్ తో పాటు 30 వేల రూపాయల నగదు పంపిణీ చేయడం జరుగుతుంది. సేవా రత్న కింద సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జ్, మెడల్ తో పాటు 20 వేల రూపాయల నగదు పంపిణీ చేయడం జరుగుతుంది. సేవా మిత్ర కింద సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జ్, మెడల్ తో పాటు 15 వేల రూపాయల నగదు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను హోంమంత్రి అందజేశారు.

# వివాదాలకు ఆస్కారం లేకుండా కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు

● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా



**అమరావతి,కలంకౌంటర్ :** ఎటు వంటి వివాదాలకు ఆస్కారం లేకుండా ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటూ ఈ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన మీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల సంసిద్ధతకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు మరియు ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులకు సంబంధించి అందే ఫిర్యాదుల పరిష్కారం విషయంలో ఎంతో పారదర్శకంగా వ్యవహరించాలని, నిర్ణీత కాలవ్యవధిలో ఆ ఫిర్యాదులను పరిష్కరించి, తీసుకున్న చర్యలపై నివేదికను సంబంధిత పార్టీల ప్రతినిధులకు, ఫిర్యాదుదారునికి అందజేయాలని సూచించారు. అదే విధంగా దిన పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తాంశాలపై కూడా తగు చర్యలు తీసుకుని, సంబందిత వివరాలను ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే సమావేశలో వివరించాలన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చేయాల్సిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ మరియు ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల అక్రమ రవాణా నియంత్రణ అంశాలకు సంబంధించి ప్రతి వారం సంబంధిత జిల్లాల ఎస్పీ లతో సమీక్షా సమావేశం నిర్వహించు కోవాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు ఆయన సూచించారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టము యాప్ ఇప్పటికే సిద్ధంగా ఉందని, ఆ యాప్ ట్రయల్ రన్ ను మార్చి మొదటి వారంలో నిర్వహిస్తామన్నారు. ఈ లోపు ఆ యాప్ ను సంబందిత అధికారులు అందరు డౌన్ లోడ్ చేసుకోవాలని, ఎన్ఫోర్సుమెంట్ అధికారులతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సెర్వెలెన్స్ టీమ్లు, జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సభ్యుల అంతా లాగిన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోనే పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపుకై ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలని, ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులకు సంబంధించిన పెండింగ్ లో నున్న దరఖాస్తుల వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎన్నికల అధికారులకు ఆయన సూచించారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతుల కల్పన, ఎన్నికల అధికారులు, సిబ్బంది నియామకము, శిక్షణ తదితర అంశాలపై కూడా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో పాటు అదనపు సిఈవోలు పి. కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, జాయింట్ సిఈవో ఎ.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఈవో కె. విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.








# "దర్శిని" టీజర్ విడుదల

**హైదరాబాద్,కలంకౌంటర్ :** V 4 సినీ క్రియేషన్ బ్యానర్ పై డాక్టర్ ఎల్.వి సూర్యం నిర్మాతగా, డాక్టర్ ప్రదీప్ అల్లు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా "దర్శిని". వికాస్.జి.కే, శాంతి హీరో హీరోయిన్ లు గా సరికొత్త కథనంతో తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలో విడుదల కి సిద్ధంగా ఉంది. ఈ సినిమా టీజర్ ని చిత్ర బృందం అన్ లైన్ లో విడుదల చేసారు, విజువల్ వండర్స్ తో సినిమా టీజర్ ప్రేక్షకుల్ని అబ్బురపరుస్తుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ & ప్రొడ్యూసర్ మాట్లాడుతూ టీజర్ విడుదల చేసాం, అందరికి టీజర్ బాగా నచ్చింది, మా సినిమా సైతం అందరికి నచ్చుతుంది, మేము అనుకున్నట్లు సినిమా అవుట్ ఫుట్ వచ్చింది, త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం అని, ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ద్వారా ఈ సినిమా ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. నిజాని అంజన్ ఈ సినిమా కి సంగీతం అందించారు.



















Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com